# ఆదిలాబాద్-మంచిర్యాల



తెలుగు దినపత్రిక
# సూర్య
www.suryaaa.com
♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్

గురువారం 26 డిసెంబర్ 2024 , పేజీలు 04


## సఫారీలో కవ్వాల్ అడవిలో పర్యటించిన అడిషనల్ కలెక్టర్

**జన్నారం, డిసెంబరు 25, సూర్య మేజర్ న్యూస్:**
జన్నారం మండలం కవ్వాల్ అడవుల్లో బుధవారం సఫారీలో మంచిర్యాల్ అడిషనల్ కలెక్టర్ సభావత్ మోతిలాల్ నాయక్ కుటుంబ సభ్యులు పర్యటించారు. అడవి అందాలను







తిలకించారు. అడవిలో విలాసవంతంగా తిరుగుతున్న పక్షులు, జంతువులను చూసి సంతోషపడ్డారు. అదేవిధంగా అడవిలో ఉన్న చెక్ డ్యాములు, కుంటలు, బేస్ క్యాంపులకు సంబంధించిన వివరాలను స్థానిక సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

## బంజారాలు
# సంఘటితం కావాలి

**- అన్యక్రాంతాలకు గురి అవుతున్న హతి రామ్ బాబా మఠం ఆస్తులను పరిరక్షించాలి - త్వరలో హైదరాబాద్ లో బంజారా బహిరంగ సభ - ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాములు నాయక్**



**ఆసిఫాబాద్ ప్రతినిధి , సూర్య మేజర్ న్యూస్**
బంజారాల న్యాయమైన డిమాండ్లు, హక్కుల సాధనకై బంజారాలు సంఘటితం చేసేందుకు ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం పనిచేస్తుందని , నూతనంగా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ అన్నారు. ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం తరుపున రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో పర్యటిస్తున్నట్లు తెలిపారు. బుధవారం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ఆదివాసి భవన్‌లో బంజారా సోదరుల ఆత్మీయ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇప్పటివరకు రాష్ట్రంలోని ఏడు జిల్లాల్లో పర్యటించామని త్వరలోనే అన్ని జిల్లాల్లో పర్యటించి దేశంలోని 26 రాష్ట్రాలు,మూడు కేంద్ర పాలిత ప్రాంతాల నుండి బంజారాలను ఆహ్వానించి హైదరాబాద్‌లో జనవరి నెలలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. బంజారాల న్యాయమైన డిమాండ్లు,హక్కుల సాధనకై ఉద్యమిస్తామన్నారు. ముఖ్యంగా బంజారాల 5 ప్రధాన డిమాండ్లకై దేశ ప్రధానిని, హోం శాఖ,గిరిజన శాఖ,సోషల్ జస్టిస్ మంత్రులను కలిసి తమ డిమాండ్లను పరిష్కరించడానికి కోరుతామని తెలిపారు.

మిగితా 3 లో

## పోచమ్మ దేవాలయ
# జిర్ణోద్ధారణ
## పనులు ప్రారంభం

**బోథ్, డిసెంబర్ 25,సూర్య మేజర్ న్యూస్**
బోథ్ మండలకేంద్రం లోని పాత సినిమా హాల్ ఆవరణలో గల శ్రీ కొట్టాల పోచమ్మ దేవాలయం లోని విగ్రహాల పునఃప్రాతిస్థాపనా చేయడానికి ఆలయ కమిటీ సభ్యులు నిర్ణంచడం జరిగింది. ఈ కార్యక్రమం లో భాగంగా పాత విగ్రహాల ఉద్వాసన కార్యక్రమం నేడు 26/ 12/2024 ఉదయం 8 గంటలకు నిర్వహించ బడునని, కావున బోథ్ పట్టణ ప్రజలు విగ్రహా ఉద్వాసన కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా శ్రీ కొట్టాల పోచమ్మ ఆలయ కమిటీ సభ్యులు కోరడం జరిగింది.



## జన్నారం బస్టాండులో తల్లిపాలు ఇచ్చే గదిని ప్రారంభించిన లయన్స్ క్లబ్ గవర్నర్

**జన్నారం,డిసెంబరు25,సూర్య మేజర్ న్యూస్:**
జన్నారం మండల కేంద్రంలో గల ఆర్టీసీ బస్టాండ్ లో స్థానిక తాజా మాజీ సర్పంచ్ జక్కు భూమేష్ తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేసిన మదర్ ఫీడింగ్ రూమ్ ను బుధవారం లయన్స్ క్లబ్ గవర్నర్ వెంకటేశ్వరరావు చేతుల మీదుగా ప్రారంభించారు. అదేవిధంగా పైడిపల్లి గ్రామస్తులకు దుప్పట్లు పంపిణీ చేశారు. అలాగే మండల్ లెవెల్ షటిల్ టోర్నమెంట్ శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ప్రారంభించారు. ఈ కార్యక్రమాలలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ కస్తూరి సతీష్, కార్యదర్శి కొమురవెల్లి సందీప్ కుమార్, కోశాధికారి జగదీష్, జెడ్ సి అంజిత్ రావు, డివిజనల్ సెక్రటరీ అనుముల రాజన్న, రీజనల్ ట్రెజరర్ భూమేష్, నడిపెల్లి విజయ్ కుమార్, రామడుగుల రమేష్ రావు, సురేష్, నరేందుల గోపి, తదితరులు పాల్గొన్నారు.




### దేశ ప్రజల గుండెల్లో నిలిచిపోయే
# నాయకుడు వాజ్పేయి
### - మాజీ మున్సిపల్ చైర్మన్ సుహాసిన్ రెడ్డి

**తలమడుగు డిసెంబర్ 25 సూర్య మేజర్ న్యూస్:**
అటల్ బిహారీ వాజ్పేయి ప్రజా గుండెల్లో నిలిచిపోయే నాయకుడు ఆయన చేసిన సేవలు అంతా ఇంతా కాదని ఆయనను ఎప్పుడూ దేశ ప్రజలు మరచిపోరని బిజెపి రాష్ట్ర నాయకురాలు చిట్యాల సుహాసిని రెడ్డి అన్నారు. తలమడుగు మండలంలోని సాయిలింగి వృద్ధాశ్రమంలో బుధవారం అటల్ బిహారి వాజ్పేయి శతజయంతి సందర్భంగా బిజెపి పార్టీ ఆధ్వర్యంలో వాజ్పేయి చిత్రపటానికి పువ్వులు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆశ్రమంలో వృద్ధులకు పండ్లను పంపిణీ చేయడం జరిగింది. రాష్ట్ర నాయకురాలు మాజీ జెడ్పి చైర్ పర్సన్ చిట్యాల సుహాసిని రెడ్డి మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్పేయి దేశంలోనే అత్యుత్తమ పార్లమెంటరీగా ప్రశంసలు పొందిన మహనీయుడని దేశ ప్రధానిగా ఆయనకంటూ ఓ సొంత గుర్తింపును పొందారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు స్వామి,ప్రభాకర్, కిరణ్, ధనుంజయ్, దేవన్న ,మహేందర్ యాదవ్, శ్రీకాంత్, నాగార్జున రెడ్డి ,రవీందర్, రవి కార్యకర్తలు తదితరులున్నారు.



# హనుమాన్ దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తా
### - ఎంఎల్ఏ వెడ్మ బొజ్జు పటేల్

**కడెం,డిసెంబర్ 25,సూర్య మేజర్ న్యూస్ :**
కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు ఖానాపూర్ నియోజకవర్గ ప్రాంత ప్రజలకు రుణపడి ఉంటానని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. బుధవారం కడెం మండలంలోని మాసాయిపేట్ గ్రామంలో సిజీఎఫ్ 20 లక్షలు – గ్రామ ప్రజల విరాళం 5లక్షలతో పునఃనిర్మించిన హనుమాన్ దేవాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇంట్లో ఉండే తనను చట్ట సభల్లో పంపిన ఈ ప్రాంత ప్రజల రుణం గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి తీర్చుకుంటానని తెలిపారు. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆలయాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నారన్నారు. కడెం మండలంలోని లింగపూర్, దేవునిగూడెం, దస్తురాబాద్






గ్రామాల్లోని ఆలయాల అభివృద్ధికి నిధులు మంజూరు చేశారని అన్నారు. మాసాయిపేట్ హనుమాన్ ఆలయం ప్రహరీ గోడకు 7లక్షలు మంజూరు చేశామని ప్రకటించారు. త్వరలో పనులను ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దినకర్ రెడ్డి,మస్కు రాజు, పోద్దుటూరి సతీష్ రెడ్డి, తుమ్మల మల్లేష్, ముడికె మల్లేష్, లక్కవత్తుల నారాయణ, మహిళా కాంగ్రెస్ నాయకురాలు బొమ్మిడి జల, దుర్గం రాజేష్, ఎస్ కె హైమాద్, కె రాజేశ్వర్, బుర్ర రాజ్ కుమార్, ఆకుల లచ్చన్న, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# యాసంగి పంటకు సరస్వతి కెనాల్ ద్వారా నీటి విడుదల

**- విడుదల చేసిన బీజేఎల్పీ నేత**

**ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి**



**సోన్, డిసెంబర్ 25 సూర్య మేజర్ న్యూస్:** మండలంలోని శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు సరస్వతి కెనాల్ ద్వారా యాసంగి పంటకు ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి బుధవారం నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సరస్వతి కెనాల్ ఆయకట్టు రైతుల పంటల సాగు కోసం నీటిని దిగువకు విడుదల చేసినట్లు తెలిపారు. రైతులు నీటిని పొదుపుగా వాడుకోవాలని వారబందీ గా నీటిని ఇస్తారని అన్నారు. రైతులు నీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతుల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం అనేక రకాల సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలోమార గంగారెడ్డి, హరీష్ రెడ్డి, సరికిల గంగన్న, అశోక్,గోవర్ధన్‌రెడ్డి, మహిపాల్ రెడ్డి,ఉదయ్,నర్సారెడ్డి ,రాజేశ్వర్, నవీన్, నరసయ్య, నరేష్ రైతులు మండల బీజేపీ నాయకులుకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

**కడెం,డిసెంబర్ 25,సూర్య మేజర్ న్యూస్ :**

అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురికి సిఎం సహాయ నిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని(చెక్కులు) బుధవారం ఎంఎల్ఏ వెడ్మ బొజ్జు



ఆదేశానుసారం కాంగ్రెస్ నాయకులు కడెం మండలంలోని కొండుకూర్,కడెం,ఎలగడపా తదితర గ్రామాల లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా నాయకులు పొద్దుటూరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ యేటా వేలాది మంది పేద, మధ్య తరగతి ప్రజలకు సిఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూతనందించడం జరుగుతుందని,ఈ అవకాశాన్ని పేదలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వేరు వేరుగా జరిగిన పంపిణీ కార్యక్రమలలో తుమ్మల మల్లేష్, మాజీ వైస్ ఎంపీపి సంతోష్ రెడ్డి, గోర్ల వేణుగోపాల్, డొంగూరి రాజన్న, అల్లి సురేష్, అబ్దుల్ రహీమ్, మహ్మద్ సలీం, మాజీ ఎంపీటీసీ రమేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి కార్మికుల సొంతింటి కల

## నెరవేరేవరకు వదిలిపెట్టం !

**- సిఐటియు బ్రాంచ్ అధ్యక్షులు ఎస్.వెంకటస్వామి**

**రామకృష్ణాపూర్, డిసెంబర్ 25, సూర్య మేజర్ న్యూస్.**

సింగరేణి కార్మికులకు సొంతింటి కల పెరిక్స్ మీద ఐటి మాఫీ మారుపేరుల సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ



ముఖ్యమంత్రికి సంతకాల సేకరణలో భాగంగా చేస్తున్న ఆందోళనల వాల్ పోస్టర్ ను రామకృష్ణాపూర్ సిహెచ్ పి లో బుధవారం కార్మికుల సమక్షంలో ఆవిష్కరించి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు, ఈ సందర్భంగా బ్రాంచ్ అధ్యక్షులు ఎస్.వెంకట స్వామి గత కొన్ని సంవత్సరాలుగా సిఐటియు కల్పిస్తున్న ప్రచారం, అవగాహన మేరకు కోల్ బెల్టు ప్రాంతానికి వచ్చే ప్రజాప్రతినిధులు చివరకు ముఖ్యమంత్రి సైతం సింగరేణి కార్మికుల సొంతింటి కల, అలవెన్స్ లపై ఐటి మాఫీ మారుపేర్ల సమస్యలపై ప్రస్తావిస్తున్నారు తప్ప వాటి పరిష్కారానికి ఆదేశాలు మాత్రం ఇవ్వడం లేదని చివరకు అసెంబ్లీ సమావేశాలు జరిగిన సింగరేణిపై చర్చించకపోవడం విడ్డూరమన్నారు. ఇప్పటికే సింగరేణికి రావాల్సిన బకాయిలు పేరుకుపోతున్న ఏ ప్రజాప్రతినిధులు కూడా దాని గురించి పట్టించుకోవడంలేదని సింగరేణి రావాల్సిన బకాయిలు ఇప్పించే సంస్థను ఆర్థికంగా బలుపేస్తం చేసే దిశగా ప్రజాప్రతినిధులపై సింగరేణి అధికారులు ఒత్తిడి తేవాలన్నారు. ఈ నెలలో సిఎండితో జరిగే స్ట్రక్చర్ సమావేశంలోనైన తప్పకుండా సొంత ఇంటి కల అలవెన్స్ లపై మారుపేరుల సమస్యను పరిష్కరించే విధంగా ప్రయత్నం చేయాలని డిమాండ్ చేశారు తప్పకుండా గెలిచిన సంఘం సమస్యలను పరిష్కరించే విధంగా ప్రతిపక్షంగా సిఐటియుగా ఒత్తిడితస్తామని, ప్రతినెల జరగాల్సిన స్ట్రక్చర్ సమావేశాలపై గెలిచిన యూనియన్లు దృష్టి పెట్టి యాజమాన్యంతో సంప్రదింపులు చేసి ఆయా ఏరియాల సమస్యలు పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి ఉపాధ్యక్షులు వడ్లకొండ ఐలయ్య ఆర్గనైజర్లు బద్రి.ఆదర్ష్,లింగాల.రమేష్ అలవాల.సంజీవులు, మరియు సి.హెచ్.పి కార్మికులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**బెజ్జూర్,డిసెంబర్ 25,సూర్య మేజర్ న్యూస్:**

బెజ్జూర్ మండల కేంద్రంతో పాటు,మర్తిడి,సులుగుపల్లి గ్రామాల్లో బుధవారం యేసుక్రీస్తు జన్మదిన వేడుకలను క్రైస్తవులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చిల్లో మత బోధకులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. క్రీస్తు బోధనలు,కార్యాచరణ ప్రపంచ మానవాళిని ఎంతగానో ప్రభావితం చేశాయని వారన్నారు. విశ్వశాంతిని కాంక్షించే ప్రతి ఒక్కరికి యేసు బోధనలు అనుసరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో మత బోధకులు,క్రైస్తవులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయికి ఎంపికైన క్రీడాకారులు రిపోర్టు చేయాలి

**- జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి కీర్తి రాజ్ వీరు**

**మంచిర్యాల,డిసెంబర్ 25,సూర్య మేజర్ న్యూస్ :**

సి.ఎం. కప్ -2024 లో భాగంగా రాష్ట్రస్థాయిలో జరగనున్న క్రీడా పోటీలకు జిల్లా స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు రిపోర్ట్ చేయాలని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి కీర్తి రాజ్ వీరు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో నిర్వహించిన పోటీలలో భాగంగా గ్రామ, మండల, మున్సిపల్ స్థాయిలను దాటుకుని జిల్లా స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఈ నెల 27వ తేదీ నుండి రాష్ట్రస్థాయిలో జరగనున్న పోటీలకు ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 26వ తేదీన ఉదయం 9 గంటలకు జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో రిపోర్టు చేయాలని తెలిపారు. జూడో, కబడ్డీ, వాలీబాల్, కిక్ బాక్సింగ్, బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, ఉష, సైక్లింగ్, ఫుట్బాల్ ఉమెన్, హ్యాండ్ బాల్, బాస్కెట్బాల్ క్రీడాంశాలలో జిల్లాస్థాయిలో పాల్గొని రాష్ట్రస్థాయికి ఎంపికైన బాల బాలికలు రిపోర్ట్ చేయాలని, వివిధ క్రీడా సంఘాల కార్యదర్శులు, పి.డి.లు, తల్లిదండ్రులు గమనించాలని, ఇతర వివరములకు 9963539234 నంబర్ లో సంప్రదించాలని తెలిపారు.

అయ్యప్ప స్వామి పడిపూజలో

## పాల్గొన్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**గుడిహత్నూర్: డిసెంబర్ 25 మేజర్ సూర్య న్యూస్:**

మండలంలోని శాంతాపూర్ లో మాజీ మార్కెట్ చైర్మన్ తిరుమల్ గౌడ్ ఏర్పాటు చేసిన అయ్యప్ప పడిపూజ మహోత్సవంలో బుధవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వామి వారి పడిపూజ మహోత్సవంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు ప్రజలపై అయ్యప్ప స్వామి వారి కృప చల్లని చూపు తప్పక ఉంటుందని పేర్కొన్నారు ప్రజలు సుఖ సంతోషాలతో స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ తిరుమలమలగౌడ్ బిఆర్ఎస్ నాయకులు పవార్ రవీందర్ జాదవ్ రమేష్ జమీల్, అలీమ్ దోమకొండసుధాకర్ రావణుడే, ప్రకాష్ సదానంద్ తదితరులు పాల్గొన్నారు.





# సింగరేణి సీ&ఎండి బలరాం చేతుల మీదుగా బహుమతి

**రామకృష్ణాపూర్,డిసెంబర్24,సూర్య మేజర్ న్యూస్**

కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో సింగరేణి సంస్థ నిర్వహించిన 135వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలల్లో మందమర్రి ఏరియా రామకృష్ణాపూర్ సివిల్ కార్యాలయానికి చెందిన డివైఎస్ఈ శ్రీధర్ సింగరేణి సీ&ఎండి బలరాం, ఐఎన్టియుసి జనరల్ సెక్రెటరీ, తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్, అతిరథ మహారథులు సమక్షంలో మందమర్రి ఏరియా సివిల్ డిపార్ట్మెంట్‌కు వచ్చిన బహుమతిని అందుకున్నారు. సింగరేణి సంస్థ 11 ఏరియాలలోని డిపార్ట్మెంట్స్, కాలనీలలో స్పెషల్ క్యాంపెయిన్ 4.0 (స్వచ్ఛత పక్వాడ) పోటీ నిర్వహించగా ఇందులో మందమర్రి ఏరియాకు 4 వ బహుమతి లభించింది. మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి. దేవేందర్ చేతుల మీదుగా బుధవారం సివిల్ ఎస్ఈ రాము బహుమతి అందుకున్నారు, ఈ సందర్భంగా సివిల్ డివైఎస్ఈ శ్రీధర్, డివైఎస్ఈ జయప్రకాష్, ఇతర ఉద్యోగులకు జిఎం ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.





### సెయింట్ థామస్ చర్చ్ లో
## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**మందమర్రి, డిసెంబర్ 25, సూర్య మేజర్ న్యూస్.**

కరుణామయుడు దైవ కుమారుడు శిలువ యాగం చేసిన మహనీయుడు ప్రేమ స్వరూపుడు అయినా ఏసుక్రీస్తు జన్మదినమైన క్రిస్మస్ పండుగను మందమరి పట్టణంలోని సెయింట్ థామస్ చర్చ్ లో వేడుకలను అంగరంగ నిర్వహించారు. బుధవారం తెల్లవారు జాము నుంచే చిన్నా, పెద్ద తేడా లేకుండా క్రైస్తవ మతస్థులు చర్చి కి



చేరుకున్నారు. చర్చిలో మత పెద్దలు బైబిల్ లోని వాక్యాలు చదివి వినిపించడంతో పాటు క్రీస్తు బోధనలను వివరించారు. ఈ ప్రార్థనలో రెవ.డా ఎన్.ఆర్.పాల్‌రాజ్ పాస్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రేమ మార్గంలో ఎవ్వరి మనసునైనా జయించవచ్చని తన జీవితం ద్వారా జీసస్ నిరూపించారని అన్నారు. క్రీస్తు ఈ లోకమునకు వెలుగుగా వచ్చారని,మానవాళి రక్షణ కొరకు వచ్చారని దైవ సందేశం అందించారు.రెవ.డా.టీ.భాస్కర్(ప్రెస్బిటర్-ఇన్-ఛార్జ్ డబ్ల్యు.సి.ఆర్. &మందమర్రి ప్రత్యకంగా క్రైస్తవులకు క్రిస్మస్‌శుభాకాంక్షలు తెలియజేసారు.అదే విధంగా మెదక్ చర్చ్ 100 సంవత్సరాల పండుగను పురస్కరించుకొని నిర్వహించిన క్విజ్ కాంపిటేషన్‌లో మందమర్రి పాస్టరట్‌లోని జె పుష్పలత వేదప్రకాష్ మొదటి బహుమతి గెలుచుకున్నారు. దాదాపుగా 30,000 వేల మంది విశ్వాసులు పాల్గొనగా మందమర్రి పట్టణానికి మొదటి ప్రైజ్ రావడం గర్వకారణమని సంఘ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఇట్టి ప్రార్థనలో రెవ యిర్మీయా సంఘ కాపరి, పాస్టరట్ సెక్రటరీ బడికెల రవి, పాస్టరట్ స్టూవార్డ్, బత్తుల సంజీవయ్య, పాస్టరట్ ట్రెజరర్ బత్తుల కిషోర్ కుమార్, రాజారత్నం సంధ్య యిర్మీయా, సంఘము అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### జాన్సన్ విక్టోరియా ఆధ్వర్యంలో
## ఘనంగా క్రిస్మస్ పండగ వేడుకలు

**సారంగాపూర్, డిసెంబర్ 25 సూర్య మేజర్ న్యూస్**

సారంగాపూర్ మండల కేంద్రంలో క్రిస్మస్ పండగ సందర్భంగా జాన్సన్,విక్టోరియా,సునిల్ బెన్నీ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా



జరుపుకునే పండుగ క్రిస్మస్ అని అన్నారు. ఏసుప్రభువు చూపించిన మార్గంలో ఈ ప్రపంచం నడవాలని, ప్రజలందరూ ఒకరి పట్ల ఒకరు శాంతి,ప్రేమ,కరుణ,దయ,సహనం,ఓర్పు,ఓదార్పు కలిగి ఉండాలని తెలిపారు.సరైన క్రమశిక్షణ సక్రమమైన ప్రవర్తన ను కలిగి ఇతరుల పట్ల బాధ్యతతో నడుచు కోవాలని ఇవే ఏసుప్రభువు చూపించిన మార్గాలన్నారు. ఏసుప్రభు బాటలో ప్రపంచ దేశాలు ఒక దేశం పట్ల మరొక దేశం సారూప్యతను సహనుబంధాన్ని కలిగి మైత్రితో నడుచుకుని,ఈర్ష,అసూయ విద్వేశాలను నిర్మూలించాలన్నారు.ఏసు ప్రభువును ఆశయాలను ఆలోచనలను పాటించడమే నిజమైన ఆరాధన అన్నారు.ఈ కార్యక్రమంలో బెన్నీ పాల్,మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు జాన్సన్,విక్టోరియా, సునీల్ బెన్నీ తదితరులు పాల్గొన్నారు.

### నిస్సి ప్రార్థన మందిరంలో
## ఘనంగా క్రిస్మస్ పండగ వేడుకలు

**సారంగాపూర్,డిసెంబర్ 25 సూర్య మేజర్ న్యూస్**

సారంగాపూర్ మండల కేంద్రంలో ఆయా గ్రామంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చిలో పాస్టర్ మాట్లాడుతూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఏసుప్రభ ను కొలుస్తూ ఆలపించిన దైవ గీతాలు అందరినీ ఆకట్టుకున్నాయి. పాస్టర్ ఆనంద్ జై కుమార్ మాట్లాడుతూ ఏసుప్రభు గొప్పతనాన్ని సేవా కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సాయన్న, వివిధ గ్రామాల భక్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



### బంజారాలు
## సంఘటితం కావాలి

**- ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాములు నాయక్**

మొదటి పేజీ తరువాయి..

భారత దేశంలో బంజారాలు 15 కోట్లు మంది ఉన్నారని బంజారా భాషను ఎనిమిదో షెడ్యూల్లో చేర్చాలని కోరారు. జాతీయస్థాయిలో ఫిబ్రవరి 15న జరుపుకునే సంత్ సేవాలాల్ జయంతిని జాతీయ సెలవు దినంగా ప్రకటించి,కేంద్ర ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని అన్నారు. అదేవిధంగా తిరుపతి దేవస్థానంలో ఉన్నటువంటి హతిరం బాబా మఠాన్ని, ఆస్తులను కాపాడాలని ఈ మఠానికి దేశవ్యాప్తంగా ఉన్నటువంటి ఆస్తులను భూములను కాపాడడానికి ఈ నెల 28న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుని కలవనున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఎన్టీఆర్ , వైయస్ జగన్ ముఖ్యమంత్రిలు ఉన్నప్పుడు బంజారాల నుండి వారి ప్రతినిధిగా టీటీడీ బోర్డు మెంబర్ గా నియమించారని ప్రస్తుతం బంజారా వర్గం నుండి ఎవరికి కూడా టీటీడీ బోర్డు మెంబర్ నియమించలేదని దేశంలోని 15 కోట్ల బంజారా ప్రజల తరపున ప్రతినిధిగా బంజర నాయకుడిని టీటీడీ బోర్డు మెంబర్గా నియమించాలని డిమాండ్ చేశారు. లక్ష్మీషా బంజారా విగ్రహాన్ని నూతన పార్లమెంట్ భవనంలో ఏర్పాటు చేయాలని కోరారు.బంజారాల జాతి అభ్యున్నతి కోసం పనిచేసిన సంత్ శ్రీ రామారావు మహారాజ్‌కు భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్,బీహార్లో బంజారాలను ఎస్టీలుగా ఉన్నారని,కర్ణాటక ఢిల్లీలలో ఎస్సీలుగా ఉన్నారని తెలిపారు. అదేవిధంగా తమిళనాడు,ఉత్తర ప్రదేశ్ ,గోవా శాసన సభలలో బంజారాలను ఎస్టీలుగా పరిగణించాలని తీర్మానాలు చేసినట్లు తెలిపారు.దేశంలోని అన్ని రాష్ట్రాల బంజారాలను సంఘటితం చేసి ఒకే గొడుగు కిందకు తీసుకురావడానికి త్వరలోనే జాతీయస్థాయి సమావేశం హైదరాబాద్‌లో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.1956 లోనే ఆంధ్రప్రదేశ్లో ఎస్టీలుగా బంజారాలను పరిగణిస్తు బిల్లు పెడితే 1976లో వెంగళరావు ముఖ్యమంత్రి ఉన్నప్పుడు అమల్లోకి వచ్చినట్లు తెలిపారు. 1971 జనాభా లెక్కల ప్రకారం బంజారాల జనాభా 7.5 శాతం ఉందని 2023 నాటికి 10% జనాభా ఉన్నారని తెలిపారు. 50 ఏళ్లలో రిజర్వేషన్‌లు 7.5% మాత్రమే ఉన్నాయని దాన్ని జనాభా దామాషా ప్రకారం పెంచాల్సిన అవసరం ఉందని తెలిపారు. బంజారా లు ఎస్టీలు కారు అని కొంతమంది తప్పుడు ప్రచారం చేస్తున్నారని,బ్రిటిష్ ప్రభుత్వ హయాంలోనే బంజారాలను గిరిజనులుగా గుర్తించారి ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం గౌరవ అధ్యక్షుడు అజ్మీర శ్యాం నాయక్, రాష్ట్ర నాయకుడు కిషన్ నాయక్, జిల్లా అధ్యక్షుడు రాథోడ్ రవీందర్ నాయక్, ఉపాధ్యక్షుడు శ్యామ్ లాల్ , సేవాలాల్ సేన రాష్ట్ర నాయకుడు శివప్రసాద్, ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షుడు రాథోడ్ శంకర్ నాయక్, నాయకులు అజ్మీర బాబురావు, గులాబ్ నాయక్ , ఇందులాల్ తదితరులు పాల్గొన్నారు.

### అంగరంగ వైభవంగా
## క్రిస్మస్ వేడుకలు

**- క్రీస్తు మార్గంలో నడుస్తూ సాటి మనిషికి - మేలు చేయడమే మన ముందున్న కర్తవ్యం - కల్వరి మినిస్ట్రీస్ చర్చి పాస్టర్ ప్రవీణ్**





**మందమర్రి,డిసెంబర్25,సూర్య మేజర్ న్యూస్.**

ప్రేమ మార్గంలో ఎవరు మనసునైనా జయించవచ్చునని తన జీవితం ద్వారా



నిరూపించిన క్రీస్తు మార్గంలో నడుస్తూ సాటి మనిషికి మేలు చేయడమే మన ముందున్న కర్తవ్యం ప్రేమ కరుణ సహనం దయ త్యాగా గుణాలను అలవాటు చేసుకుని జీవితాన్ని శాంతిమయం చేసుకుందామని పాస్టర్ ప్రవీణ్ అన్నారు. సోమగూడెం కల్వరి మినిస్ట్రీస్ చర్చి పాస్టర్ ప్రవీణ్ ఆధ్వర్యంలో బుధవారం క్రిస్మస్ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఏసు క్రీస్తు ప్రభువు జన్మదినం సందర్భంగా యేసు ప్రభువుని స్మరిస్తూ భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ పండుగను క్రైస్తవులు ఆనందోత్సవాలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా సర్వాంగ సుందరంగా చర్చిని ముస్తాబు చేశారు. క్రిస్మస్ తాత వేషధారణలో చిన్నారులు ఆకర్షించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా కల్వరి మినిస్ట్రీస్ చర్చి పాస్టర్ ప్రవీణ్ ఏసు బోధనలతో దైవ వాక్య సందేశం ఇస్తూ సర్వ మానవళికి శాంతి సందేశాన్నిచ్చిన యుగకర్త యేసు క్రీస్తు జన్మదినం క్రైస్తవ సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. యుగకర్త క్రైస్తవ మతాన్ని అనుసరించే వారందరు ఎంతో ఆసక్తిగా ఎదురు చూసే పండుగ క్రిస్మస్ అని, అత్యంత ప్రాముఖ్యం కలిగిన క్రిస్మస్ పండుగ అందరిని కలిపి బంధాలను బలోపేతం చేస్తుందని, ఏసుక్రీస్తులో ఉన్న ప్రేమ సంతోషానికి కృతజ్ఞత తెలిపే అవకాశాన్ని ఇస్తుందని అన్నారు. క్రీస్తు అందించిన మహోన్నత సందేశాలతో మానవాళి సన్మార్గం వైపు నడిపించేలా మార్గం నిర్దేశం చేస్తూ, ఎల్లప్పుడూ కరుణామయుని ఆశీస్సులు దీవెనలు ప్రజలకు ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే గడ్డం వినోద్ మాట్లాడుతూ ముందుగా క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. శాంతి బోధనకు ఏసుక్రీస్తు , ప్రజలకు ఎంతో మేలు చేసి సమాజ సేవ ఇలా చేయాలని అందరికీ స్ఫూర్తి నింపారని అన్నారు. మతాలు వేరైనా అందరూ చెప్పే భావన ఒక్కటే అని మనుషులంతా సమానం కలిసిమెలిసి అందరు జీవించాలని, సమాజ శ్రేయస్సు కోసం అందరూ పాటుపడాలని వారు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్పర్సన్ జక్కుల శ్వేత, ఆర్డీవో హరికృష్ణ, ఏసీపీ రవికుమార్, క్రైస్తవులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శబరిమాత ఆలయ ప్రారంభోత్సవం

**తలమడుగు డిసెంబర్ 25 సూర్య మెజర్ న్యూస్:**

తలమడుగు మండలంలోని ఖోడద్ గ్రామంలో బుధవారం శబరిమాత ఆశ్రమ నూతన భవన ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా మాజీ జడ్పిటిసి గోక గణేష్ రెడ్డి హాజరై ప్రారంభోత్సవం చేశారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి అసంపూర్తిగా ఉన్న ఆశ్రమ పనులు పూర్తి చేసి మాకు సహాయ సహకారాలు అందించిన మాజీ జడ్పిటిసి గోక గణేష్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకన్న యాదవ్, బాబు ఖాన్, ఆశ్రమ వ్యవస్థాపకులు బాబూరావు, చిలుకూరి రాధాబాయి ,దేవిదాస్, నారాయణరెడ్డి ,విలాస్ యాదవ్ భక్తులు తదితరులు ఉన్నారు.



### నిరుపేద కుటుంబానికి చెందిన అమ్మాయి వివాహానికి
## ఆర్థిక సహాయం అందజేత

**జన్నారం, డిసెంబరు 25, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండలం పొనకల్ గ్రామపంచాయతీ పరిధిలో గల అక్క పెల్లికూడా కు చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన జాల సాగరిక అనే అమ్మాయి వివాహానికి బుధవారం 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని తాజా మాజీ జెడ్పిటిసి ఎర్ర



చంద్రశేఖర్ అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. కూతురు పెళ్లి ఖర్చులకోసం తల్లిదండ్రులు పడుతున్న బాధను చూసి చెలించి పోయిన ఎర్ర చంద్రశేఖర్ వారి ఇంటికి వెళ్లి ఆర్థిక సహాయం అందజేసి, మనోధైర్యాన్ని కల్పించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు మున్వర్ అలీ ఖాన్, ఫజల్ ఖాన్, సుల్వ జనార్ధన్, రాగుల శంకర్, జాడి గంగాధర్, జంగం రవి తదితరులున్నారు.

చర్చ్ సభ్యులతో కలిసి కేక్ కట్ చేస్తున్న

## డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ

**లక్షెట్టిపేట, సూర్య మేజర్ న్యూస్ :**

పట్టణంలోని సిఎస్ఐ చర్చిలో బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా



ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ కోట్నాక తిరుపతి, మంచిర్యాల జిల్లా డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ హాజరై చిన్నారులతో కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షురాలు సురేఖమ్మ మాట్లాడుతూ.. క్రిస్టియన్ సోదరి సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. యేసు క్రీస్తు శాంతి దూత అని, ఆయన ఎల్లవేళలా అందరి జీవితాల్లో శాంతి ప్రసాదించాలన్నారు. అనంతరం చర్చ్ ఫాదర్ తో ప్రత్యేక ప్రార్థనలు చేయించుకున్నారు. అంతకుముందు డిసిసి అధ్యక్షురాలు సురేఖమ్మను శాలువాతో సన్మానించి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లక్షెట్టిపేట్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇండియా మిషన్ జైన్ చర్చిలో

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**రామకృష్ణాపూర్,సూర్య మేజర్ న్యూస్.**

మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం క్యాతనపల్లి మునిసిపాలిటీ పరిధిలోని రైల్వే స్టేషన్ దగ్గర గల ఇండియా మిషన్ జైన్ చర్చిలో బుధవారం క్రిస్మస్ వేడుకలను చర్చి సెక్రటరీ జి.దేవయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. తెల్లవారుజాము నుండే క్రైస్తవ భక్తులు కుటుంబ సమేతంగా నూతన వస్త్రాలు ధరించి చర్చికి చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పండుగ సందర్భంగా చర్చిని విద్యుద్దీపాలతో శోభాయమానంగా అలంకరించారు. స్థానిక చర్చి పాస్టర్ రవి రఘుయేలు దైవ సందేశం అందించారు. దేవుడు తన కుమారుడైన యేసు ప్రభువును భూమిపైకి పంపించిన రోజే క్రిస్మస్ అని, క్రీస్తును ఆరాధించడమే





క్రిస్మస్ పండుగ అని చెప్పారు. ఆకాశంలో చుక్క ఉద్భవించగానే ఈ విశ్వానికి వెలుగులా మన జీవితాలు మార్చడానికి వచ్చిన దేవుడే ఏసుప్రభు అని తెలిపారు. ప్రభువైన ఏసు ఈలోకాన్ని ఎంతగానో ప్రేమించాడు, ఆయన ఆచార్యకర్త, ఆలోచన కర్త గల దేవుడు అని, ఈ సమాజానికి అధిపతి అని చెప్పారు. ఆయన చూపిన మార్గాన్ని అనుసరించి శాంతి, ప్రేమతత్వాన్ని అలవర్చుకొని నడుచుకోవాలని సూచించారు. ప్రభువుకు మరణం లేదని, ఆయన మాటల్లో జీవముందని చెప్పారు. సమాజ రక్షకుడిగా ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని తెలిపారు. ప్రభువు చూపిన మార్గాలను అనుసరించడం ముఖ్యమని ప్రేమ, శాంతి, ఐక్యతే క్రిస్మస్ సందేశమని చెప్పారు. చిన్నపిల్లల పాటలు, నృత్యాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం కేక్ కట్ చేసుకుని ఒకరికొకరు తినిపించుకున్నారు. ఈ యొక్క కార్యక్రమంలో చర్చి వైస్ ప్రెసిడెంట్ డి భాస్కర్, ట్రెజరర్ మిట్టపల్లి సంతోష్ కుమార్, ఆర్ కరుణాకర్, జి.దావీదు, వి ప్రవీణ్ కుమార్ పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ లో క్రిస్ట్ మస్ సంబరాలు.

**నిర్మల్ డిసెంబర్ 24, సూర్య మేజర్ న్యూస్**

ఆర్టీసీ నిర్మల్ బస్టాండ్ లో డిపోమేనేజర్ ప్రతిమా రెడ్డి ఆధ్వర్యములో ముందస్తుగా క్రిస్ట్ మస్ వేడుకలు జరుపుకున్నారు.క్రిస్ట్ మస్ తాత వేషాదారణలో కేక్ కట్ చేయించి టోపీలు ధరించి ప్రయాణికులకు పిల్లలకు చాక్ లేట్ లు పంచారు.అందరు ప్రయాణికులు మతాలకు అతీతంగా మేరీ మేరీ క్రిస్ట్ మస్ హ్యాపీ హాప్పీ క్రిస్ట్ మస్ అని పాటలు పాడారు.కార్యక్రమములో అసిస్టెంట్ మేనేజర్ ఐ. రాజశేఖర్,స్టేషన్ మేనేజర్ ఏ.ఆర్.రెడ్డి,ఎమ్. సి.విజయేందర్,కంట్రోలర్లు డ్రైవర్లు,కండక్టర్లు,డేవిడ్,ప్రభుకిరణ్,బెంజ్ మెన్ ప్రయాణికులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా క్రిస్మస్ పర్వదిన వేడుకలు

**సోన్, డిసెంబర్ 25 సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని సోన్ మాదాపూర్ చర్చిలలో బుధవారం క్రిస్మస్ పర్వదిన వేడుకలను క్రైస్తవ సోదరులు ఘనంగా నిర్వహించారు. క్రైస్తవ సోదరులు ఉదయమున తన వస్త్రాలంకరణ చేసుకొని చర్చిలలో ప్రార్థనలు, గీతా లాపనలు చేశారు. క్రైస్తవ సోదరులు గీతాలు పాడుతూ ఏసుక్రీస్తును స్తుతించారు. క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని క్రిస్మస్ పండుగను జరుపుకుంటారు. ఏసుక్రీస్తు లోక పాప రక్షణ కొరకు జన్మించి ఉన్నాడని క్రైస్తవులు నమ్ముతారు. చర్చిలలో పాస్టర్లు వాక్య బోధన చేస్తూ, లోక రక్షకుడు గా ఏసుక్రీస్తు జననం గూర్చి వాక్య బోధన చేశారు.

**- బేతేలు చర్చిని సందర్శించిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి**

సోన్ ఐబి వద్ద గల బేతేలు చర్చి నీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, సందర్శించి ప్రార్థనలు చేశారు. బేతేలు చర్చి పాస్టర్ చంటి సోలోమోన్ ఎమ్మెల్యేకు ప్రార్థనలు చేసి దేవుని దీవెనలు కలగజేయాలని ప్రార్థించారు. అనంతరం ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. బేతేలు చర్చి సంఘ కాపరి చంటి సోలమన్ రాజ్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డిని సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏసుక్రీస్తు లోక రక్షణ కొరకు, పాప విమోచన కొరకు జన్మించినాడని, ఏసుక్రీస్తు దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, సోదరులు తదితరులు పాల్గొన్నారు.



## యువకుడిపై పోక్సో అట్రాసిటీ కేసు నమోదు

**గుడిహత్నూర్: నవంబర్ 25, మేజర్ సూర్య న్యూస్**

మండల కేంద్రంలోని ఓ మైనర్ బాలిక పై అఘాయిత్యం చేసిన



నిందితుడు చట్ల పోశెట్టి పై పోక్సో ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు ఉట్నూర్ డిఎస్పీ సీహెచ్ నాగేందర్ తెలిపారు బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు ఈ నెల 21 న చాట్ల పోశెట్టి ఓ మైనర్ బాలికపై అఘాయిత్యానికి పాల్పడ్డాడు యువకుడిని అదుపులోకి తీసుకుని పూర్తి వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం నిందితుడి పై ఫోక్సో, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు ఈ విలేఖరుల సమావేశంలో ఇచ్చోడ సిఐ భీమేష్, ఎస్సై మహేందర్ పోలీసు సిబ్బంది ఉన్నారు.

## జన్నారంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**జన్నారం, డిసెంబరు 25, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండలంలో క్రైస్తవ సోదరులు బుధవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని వివిధ గ్రామాలలో గల చర్చిలను అంగరంగ వైభవంగా ముస్తాబు చేశారు. జన్నారం మండలానికి చెందిన జన్నారం తాజా మాజీ ఎంపీటీసీ మహమ్మద్ రియాజుద్దీన్, జన్నారం తాజా మాజీ ఉపసర్పంచ్ జంగం రవి తదితరులు పాల్గొని క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏసుప్రభువు చూపిన మార్గం శాంతి సహనం ప్రేమ మార్గాలలో ప్రతి ఒక్కరు నడవాలని భక్తి శ్రద్ధలతో క్రిస్మస్ పర్వదినాన్ని జరుపుకోవాలని, ఏసుప్రభువు దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు.

## నూతన కమిటి ఎన్నిక

**వాంకిడి డిసెంబర్ 25,సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్లో బుధవారం 'పూలే అంబేద్కర్ బుద్ధభూమి సొసైటీ' నూతన మండల కమిటిని ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా విజయ్ ఉప్రె, ఖోబ్రగడే విలాస్, ఉపాధ్యక్షులుగా శ్యాంరావు, శంకర్ తాక్సాండే, జాడి మొండి, గౌరవ అధ్యక్షుడిగా గేడం హరిషన్, కోశాధికారి మహాత్మ రాజేంద్రప్రసాద్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పూలే అంబేద్కర్ బుద్ధ భూమి సొసైటీ అభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు.

## ముగిసిన ఆలయ విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ ఉత్సవాలు

**కడెం,డిసెంబర్ 25, సూర్య మేజర్ న్యూస్ :**

కడెం మండలంలోని మాసాయిపేట గ్రామంలో నిర్వహిస్తున్న హనుమాన్ మందిరం ప్రారంభోత్సవం , హనుమాన్ విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ ఉత్సవాలు బుధవారం రోజున ముగిశాయి. ఉదయం నుండే శాంతి పాఠం, గణపతి పూజ తదితర కార్యక్రమాలు గ్రామ పురోహితులు చంద్ర శేఖర్ శర్మ, రామచంద్రం శర్మ కాశీ, గౌతం శర్మ, రేవంత్ శర్మ , సంతోష్ శర్మ,ఆదినారాయణ శర్మ,వంశీ కృష్ణ శర్మ లు నిర్వహించారు. బుధవారం రోజున పలువురు నాయకులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు హనుమాన్ విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాల నిర్వహణకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆలయ కమిటీ చైర్మన్ దినకర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

## వాంకిడి లోమనుస్మృతి ప్రతులు దహనం.

**వాంకిడి డిసెంబర్ 25,సూర్య మేజర్ న్యూస్.**

వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార ముందు, ఖమాన గ్రామంలోని బిఆర్ అంబేద్కర్ విగ్రహం ఆవరణలో బుధవారం సమాజ్ క్రాంతి ఆఘాడి, బిఎస్ఐ, అంబేద్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో మనుస్మృతి ప్రతులు దహనం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మనిషిని మనిషిగా చూడని మనుధర్మ శాస్త్రం వలన సమాజానికి ఎలాంటి ఉపయోగం లేదని అన్నారు. 1927లో బాబాసాహెబ్ అంబేద్కర్ మహాడ్ పట్టణంలో మొదటిసారి మనుస్మృతిని దహనం చేశారని గుర్తుచేశారు. ఈ ధర్మం వల్లనే అనగారిణ వర్గాల వారు అనిచివేయబడ్డారని అన్నారు. గత 97 ఏళ్లుగా దేశంలో ఈ కార్యక్రమం కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సమాజ్ క్రాంతి అఘాడి రాష్ట్ర నాయకులు దుర్గం తిరుపతి. బిఎస్ఐఐ జిల్లా అధ్యక్షుడు అశోక్ మహెూల్కర్, మండల అధ్యక్షుడు ఉప్రె జైరాం, నాయకులు విజయ్ ఉప్రె, దుర్గం సునిల్, దుర్గం శ్యాంరావు, విలాస్, రాజేంద్రప్రసాద్, మారుతి, శంకర్. హరిషన్, విలాస్ ఖోబ్రగడే తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడాస్ఫూర్తి పెంపొందించుకోవాలి

**భైంసా టౌన్,డిసెంబర్ 25,సూర్య మేజర్ న్యూస్**

శ్రీ సరస్వతీ శిశు మందిర్ కిసాన్ గల్లి భైంసా పాఠశాలలో బుధవారం జిల్లా స్థాయి ఖేల్ కూద్ పోటీలు నిర్వహించడము జరిగింది, ఆటలు మానసిక వికాసానికి,శారీరక వికాసానికి ఎంతో ఉపయోగపడతాయని వక్తలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు కబడ్డీ,ఖోఖో, రన్నింగ్, లాంగ్ జంప్,హైజంప్, ఆటలు ఆడారు,గెలు పొందిన విద్యార్థులకు కమిటీ సభ్యులు బహుమతులు అందజేశారు ,ఈకార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు డాక్టర్ నాగేశ్,విభాగ్ కార్యదర్శి సరుకోండ దామోదర్, ప్రబంధ కారిణి సభ్యులు జిలకరి రాజేశ్వర్, పాఠశాల ప్రధానాచార్యులు నామలభోజన్న, వివిధ పాఠశాల ప్రధాన ఆచార్యులు, ఆచార్యులు, వివిధ పాఠశాల విద్యార్థులు 250మంది పాల్గొన్నారు.